


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 25-01-2024 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 110 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## 'అయోధ్యకు ఇప్పుడే వెళ్లొద్దు'..

### కేంద్ర మంత్రులకు మోదీ సూచన



దిల్లీ: అయోధ్యలో నూతనంగా ప్రతిష్ఠించిన బాలరాముడి ని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తడంతో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం. రద్దీ దృష్ట్యా ప్రస్తుతానికి అయోధ్య దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కోరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. "అయోధ్యలో రద్దీ ఎక్కువగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వీఐపీ ప్రోటోకాల్స్ వారికి అసౌకర్యం కలిగిస్తాయి. అందువల్ల కేంద్రమంత్రులు మార్చిలో బాలరాముడిని దర్శించుకుంటే మంచిదని భావిస్తున్నా. ప్రస్తుతానికి మీరు అక్కడికి వెళ్లొద్దు" అని బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మోదీ సూచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం సాధారణ భక్తులను మంగళవారం నుంచి అనుమతించిన సంగతి తెలిసిందే. దీంతో అయోధ్యలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తొలిరోజు సుమారు ఐదు లక్షల మంది దర్శించుకోగా బుధవారం కూడా పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రద్దీని తగ్గించేందుకు లఖ్‌నవూ నుంచి అయోధ్యకు బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రైవేటు వాహనాలను నగరంలోకి అనుమతించడం లేదని తెలిపారు.

## కుటుంబాన్ని చీల్చి.. రాజకీయాలా..

### ఇండియా టుడే విద్యా సదస్సులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




తిరుపతి: తిరిగి తాము అధికారంలోకి రావడం ఖాయమని.. తన వల్ల మేలు జరిగిందని భావిస్తేనే ఓటు వేయమని ధైర్యంగా అడుగుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తిరుపతిలో ఇండియా టుడే విద్యా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. తప్పనిసరిగా మేం తిరిగి అధికారంలోకి వస్తాం.. విద్య, వైద్యం, పరిపాలనా రంగాల్లో పెను మార్పులు తీసుకు వచ్చాం. వివక్ష లేకుండా, అవినీతి లేకుండా పారదర్శకంగా అర్హత ఉన్న వారికి అన్నీ అందించాం" అని సీఎం పేర్కొన్నారు. "మేని ఫెస్టోలో 99.5 శాతం హామీలను నెరవేర్చాం. మా ప్రభుత్వానికున్న విశ్వసనీయతకు నిదర్శనం ఇది. కాంగ్రెస్ ఎప్పుడూ కూడా డర్టీ గేమ్ ఆడుతుంది. విభజించి రాష్ట్రాన్ని పాలించాలనుకున్నారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారు. అలాగే మా కుటుంబాన్ని కూడా విభజించారు" అని సీఎం ధ్వజమెత్తారు కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లో చెత్త రాజకీయం చేస్తోందని సీఎం జగన్ మండిపడ్డారు. గతంలోనూ మా బాబాయ్‌ను మంత్రిగా చేసి మాకు వ్యతిరేకంగా పోటీ చేయించారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్.. మరోసారి మా సోదరిని ప్రయోగించింది. దేవుడు వీరికి గుణపాఠం చెబుతాడు" అని సీఎం జగన్ పేర్కొన్నారు. "ప్రతిపక్షాలు ఏవీ కూడా పథకాలు గురించి మాట్లాడవు, వాటి అమలు గురించీ మాట్లాడలేవు. ఇదే బడ్జెట్ గతంలోనూ ఉంది..ఇప్పుడూ ఉంది. కాని అప్పుడు డీబీటీ ఎందుకు జరగలేదు. మార్పు ఏంటంటే.. కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారారు. చంద్రబాబు విషయంలో ప్రతీకారం అన్నది లేనే లేదు. సీఐడీని దుర్వినియోగం ఆరోపణలు అర్థరహితం. చంద్రబాబుపై ఆరోపణలు, వాటిపై ఆధారాలు పరిశీలించాకే కోర్టులు నిర్ణయం తీసుకున్నాయి. పేదరికాన్ని నిర్మూలించాలంటే అది నాణ్యమైన చదువు ద్వారానే సాధ్యమని నేను నమ్ముతాను. విద్య మాత్రమే కాదు, నాణ్యమైన విద్య అనే ప్రతి ఒక్కరి హక్కు కావాలి" అని సీఎం జగన్ అన్నారు. "పేదరికాన్ని నిర్మూలించాలంటే అది నాణ్యమైన చదువు ద్వారానే సాధ్యమని నేను నమ్ముతాను. విద్య మాత్రమే కాదు, నాణ్యమైన విద్య అనే ప్రతి ఒక్కరి హక్కుకావాలి. పేదలు ఒక చదువుకు పరిమితమైతే, సంపన్నుల పిల్లలు వేరే చదువులు చదువుతున్నారు. పేద పిల్లలు కేవలం తెలుగుమీడియంకు పరిమితమైతే, సంపన్నుల పిల్లలు ఇంగ్లిషు మీడియం చదువుతున్నారు. సంపన్నులకు తరువాయి 2లో..



## భాజపాతో వైకాపాది కంటికి కనిపించని పొత్తు : వైఎస్ షర్మిల

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం భాజపాతో ములాఖత్ అయ్యాయని ఆరోపించారు. విశాఖలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. "భాజపాతో వైకాపా కంటికి కనిపించని పొత్తు పెట్టుకుంది. రాష్ట్రానికి ప్రత్యేక హెూదాపై ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక దానిపై పోరాటమే లేదు. విశాఖకు ఏం చేశారు.

రైల్వే జోన్ కూడా ఇవ్వలేదు. గంగవరం పోర్టులో రాష్ట్ర వాటాను అప్పనంగా ఇచ్చేశారు. విశాఖ ఉక్కు కార్మాగారానికి తూట్లు పొడుస్తున్నారు. స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వీర్యం చేశాయి. ఇప్పుడున్న ప్రభుత్వం పోవాలి.. కాంగ్రెస్ రావాలి" అని పిలుపునిచ్చారు.

## సత్ సంకల్పంతోనే అభివృద్ధి లక్ష్యాలను చేరుకుందాం

**- పేదలందరికి సంక్షేమ ఫలాలే లక్ష్యంగా వికసిత్ భారత్ యాత్ర సంకల్పం - 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ తప్పక నిలుస్తుంది**


**- విశాఖ వేదికగా వికసిత్ భారత్ యాత్రను ప్రారంభించిన కేంద్ర విదేశాంగ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు వి.మురళీధరన్**

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయం, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారీ, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగస్వామ్యం కావాలని అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని కేంద్ర విదేశాంగ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు వి.మురళీధరన్ పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రయోజనాలు అందిస్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విశాఖ వేదికగా బుధవారం ఆయన జివిఎంసి పరిధిలో జోన్-5 నందు 59వ వార్డులో ఆళ్వర్ దాస్ పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరువాయి 2లో..



## జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు కేటాయింపు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ముందు జనసేన పార్టీ శ్రేణులకు గుడ్ న్యూస్ ఇది. జనసేనకు గాజు గ్లాసును గుర్తుగా ఖరారు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు ఇ-మెయిల్ ద్వారా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి అందాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల కాపీలను పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్ బుధవారం (జనవరి 24) పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి అందచేశారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో, కిందటిసారి సార్వత్రిక ఎన్నికల్లోనూ జనసేన అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తుపైనే పోటీ చేశారు. అయితే, జనసేన పార్టీకి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడంతో నిబంధనల ప్రకారం ఎన్నికల సంఘం గతేడాది 'గాజు' గ్లాసును ఫ్రీ సింబల్‌గా ప్రకటించింది. తాజాగా జనసేన విజ్ఞప్తితో తిరిగి గాజు గ్లాసును పార్టీ సింబల్‌గా కేటాయించారు. ఈ నిర్ణయం పట్ల జనసేన నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భీమిలీ లో ఎలక్షన్ తొలి శంఖారావం - వైసిపి విజయానికి శుభ పరిణామం

### - మూడు జిల్లాల కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి



భీమునిపట్నం : విజయభాను న్యూస్ జీవీఎంసీ భీమిలీ జోన్ రెండో వార్డ్ లో రాబోయే ఎన్నికలు లలో బాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టబోవుచున్న 175 నియోజకవర్గాల ఆత్మీయ సమావేశాల్లో భాగంగా మొదటిగా ఉత్తరాంధ్ర జిల్లాల సమావేశం భీమిలి నియోజకవర్గం లో ఈనెల 27 శనివారం నాడు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నా తరుణంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడు జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి భీమిలి నియోజకవర్గం పరిధిలో గల తగరపువలస (సంగివలస) హైవే పక్కన ఉన్న ప్రదేశంలో సమావేశ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు వైవి సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి ల్యాండ్ అవ్వబోయే హెలీ ప్యాడ్ స్థలం ను సభా ప్రాంగణపు వేదికను - వాహనాలు నిలుపు ప్రాంతాలు ను ఇలా ప్రతీ దానిపై వివరణ అదికారులు ను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన అదికారులు కు ఆర్గనైజేషన్ వారికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు స్థానిక యంయల్ఏ అవంతి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు తో ముఖ్యమంత్రి సమావేశం మనకు చాలా ప్రాముఖ్యత తో తో కూడిన విషయం కనుక ప్రతీ ఒక్కరు బాధ్యత గా తీసుకుని విజయ వంతం చేయాలని పిలుపు ఇచ్చారు

వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద 175 నియోజకవర్గాలు ఉండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం సమావేశం భీమిలి లో జరగడం భీమిలి వైసిపి శ్రేణులు లో చాలా సంతోషం గా ఉందని,ఇది రాబోయే ఎన్నికల్లో నూతన ఉత్తేజం నింపినట్లే అని,ఇప్పటికే సమావేశం విజయవంతం చేయడానికి అన్ని సన్నాహకాలు ప్రారంబించారు ముఖ్యమంత్రి సమావేశం మద్యాహ్నం 2 గం నుంచి 5 గం మద్య జరుగుతుందని, ముఖ్యమంత్రి జగన్ భీమిలి కి రావాలని పార్టీ ప్రారంభం నుంచి వైసిపి శ్రేణులు లలో ఉన్న కోరిక నేటితో తీరడం తో నాయకులు కార్యకర్తలు కళ్ళల్లో ఉన్న ఆనందం చూసి నాకు చెప్పలేనంత ఆనందం వెల్లివిరిసింది అని,ఆయన అందించే సంక్షేమ పథకాలు లే ఆయనకు దైవ రక్ష అంతటి జననేత కు అశేష జనానీకంతో సాదర స్వాగతం పలకడానికి అందరు ఆతృతతో ఎదురుచూస్తున్నారని,సమావేశం కి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తున్నామని,ఈ విషయంలో ఎలాంటి అలసత్వం చూపినా సహించేది లేదని అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు.అదికారుల తో పాటు నాయకులు కూడా భాద్యత తీసుకొని సమావేశం విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు - భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు - కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఐకెఐఎస్ హెల్త్ సంస్థతో గీతం ఎంఓయు




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ఆరోగ్య సేవా రంగంలో పేరు పొందిన అమెరికాకు చెందిన ఐకెఐఎస్ హెల్త్ కేర్ సంస్థ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు ఐకెఐఎస్ హెల్త్ కేర్ సంస్థ ఉపాధ్యక్షురాలు డాక్టర్ హరిప్రీత్‌కౌర్ అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రెండు సంస్థలు మధ్య కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా వైద్య రంగంలో ముఖ్యంగా ఫిజియోథెరపి, దంత వైద్యం మరియు పారామెడికల్ విభాగాలలో యువతకు మార్గదర్శకం వహించడంతో పాటు అమెరికన్ వైద్య నిపుణుల సూచినలు, సలహాలు అందిస్తూ వృత్తి నైపుణ్యాలను పెంచడంలో క్రియాశీల పాత్ర పోషిస్తారు. అలాగే సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం, విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు మార్గదర్శకం వహించడం, గీతం అధ్యాపకులకు వర్క్‌షాప్‌లు, సదస్సుల నర్వహణలో సహకరించడం, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, చేపట్టాలని నిర్ణయించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో రూ.100 కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని తద్వారా శాస్త్ర విజ్ఞానంలో దేశం గర్వించ తగ్గ అత్యున్నత పరిశోధనలను నిర్వహించాలనేది తమ లక్ష్యం అని వెల్లడించారు.

కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స సెంటర్ డిప్యూటీ డైరక్టర్ వంశీకిరణ్ సోమయాజుల, గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ ఉమాదేవి, ఫిజియోథెరిపి డైరక్టర్ డాక్టర్ జి.రంగనాద్ తదతరులు పాల్గొన్నారు.

# దళారు వ్యవస్థనుండి రైతులను కాపాడాలి

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి




భీమిలి : భీమిలి నియోజకవర్గం అనంద పురం మండలం లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి రాష్ట్ర పర్యటనలో బుధవారం వేముల వలసలోగల ధీరజ్ ఫంక్షన్ హాల్ లో కిసాన్ మోర్చ విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంకు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్,అధ్యక్షతన వహించారు.రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులుశ్రీ చిగురుపాటి కుమార్ స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ చిగురుపాటి కుమార్ స్వామి వేములవలస గల వ్యవసాయ మార్కెట్లోలో గల రైతుల కోసం నిర్మించిన వ్యవసాయ షెడ్లు పరిశీలించారు. రైతులు ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న, వీటిని రైతులకు అప్పగించాలని వ్యవసాయ అధికారులతో మాట్లాడారు .రైతులు వారితో మాట్లాడుతూ వారి పండించిన పంటను వారే అమ్ముకొని విధంగా,రైతుల దగ్గర ఎటువంటి డబ్బులు వసూలు చేయకుండా దళారు వ్యవస్థనుండి రైతులను కాపాడాలని రైతులందరూ వారిని కోరడం జరిగింది. ఈ సమస్యను వెంటనే వారి అగ్రికల్చర్ ఏ డి తో మాట్లాడటం జరిగింది ఆ తదుపరి అవసరం అయితే రాష్ట్ర స్థాయిలో మాట్లాడి న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటాం అని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు,రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పాకల పాటి రవి రాజు,కిసాన్ మోర్చ రాష్ట్ర బ్యాంకింగ్ సెల్ కన్వీనర్ కె.వి.రమణ,కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ భక్త సాయిరాం, విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ఇంచార్జ్ పి.రామచంద్ర రాజు,విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు లెంక శ్రీరామ్ పొట్నూరు వెంకటకృష్ణరావు బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చిరుకు సత్యనారాయణ,విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు,సారిక ప్రకాశ్,అనీల్ రాజు,కోన సతీష్, ట్రెజరర్:- కె.సీతారామ స్వామి కార్యదర్శిలు, కలగల్ల పేర్రాజు, యండమూరి రాంప్రసాద్ బిజేపి ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు,కిసాన్ మోర్చ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ మండల కార్యవర్గం సభ్యులు 76 మంది హాజరయ్యారు.

# జర్నలిస్టులకు ఉచితంగా లేదా నామమాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## జర్నలిస్టు సంఘాల ప్రతినిధి బృందం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవో 535లోని 60: 40 నిష్పత్తి బట్టి ధర నిర్ణయాన్ని సవరించి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఉచితంగా లేదా నామ మాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ కు పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేశారు.విశాఖ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత నిచ్చిన తర్వాతే స్టేట్ హెడ్ క్వార్టర్ లో పనిచేస్తున్న వారిని పరిశీలించాలని కోరారు. ఈ ఏడాది(2023)లో ప్రెస్ అక్రిడేషన్ లేనప్పటికీ గతంలో కలిగి ఉంటే వారికి స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కరోనాతోనూ, ఆ తర్వాత మరణించిన జర్నలిస్టుల తరపున వారి కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు .విశాఖ ఉమ్మడి జిల్లాలో స్థానికులై గతసారి విశాఖలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి సర్దుబాటులో భాగంగా 2023లో పాడేరు, అనకాపల్లి జిల్లాలలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి ఉంటే వారికీ విశాఖ జిల్లాలో స్థలాలు కేటాయించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ,ఇళ్ల స్థలాల కేటాయింపుకు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. విశాఖ జిల్లా వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో,లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ఎన్ఏ)అధ్యక్షుడుపి.సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్రమోహన్ , ఎల్ ఎన్ ఏ కోశాధికారి ఆర్.అబ్బాస్, ప్రతినిధులు బందరు శివప్రసాద్, బి. ఏ .నాయుడు,ఏపీజేయూ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వి.శ్రీధర్, ఎం శ్రీహరి, ఎస్.మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవోకి వినతి పత్రాన్ని అందజేశారు.

# వార్డులలో మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యం

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం జనవరి 24: ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 3వ జోన్ 26వ వార్డు పరిధిలోని శాంతిపురం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ప్రాంతంలో జివిఎంసి సాధారణ పద్దు నుండి సుమారు రూ.29.70 లక్షల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని ఆకర్షణీయమైన నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. వార్డులోని ప్రజలకు రోడ్లు, కాలువలు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, పార్కుల అభివృద్ధి లాంటి మౌలిక వసతులు, ఆరోగ్య సురక్ష సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అనునిత్యం అందించడం జరుగుతుందని తెలిపారు. 26వ వార్డులో పార్టీలకతీతంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రస్తుతం సుమారు 30 లక్షల రూపాయలతో తారు రోడ్ల నిర్మించేందుకు శంకుస్థాపన చేయడం జరిగినదని తెలిపారు. అభివృద్ధితో పాటు ప్రతి పేదవానికి ఎన్నో సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వం అందిస్తుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేడాడ పెద్ద కుమారుడు దీపక్ సరోజ్ టాలీవుడ్ హీరో గా ఎంట్రీ ఇస్తున్నాడు

**- వి యేశస్వి దర్శకత్వంలో దీపక్ సరోజ్, తన్వి నేగి జంటగా నటిస్తున్న సిద్దార్థ్ రాయ్ మూవీ ట్రైలర్ లాంచ్ జరిగింది**


**- ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ,దర్శకులు సాయి రాజేష్, వీరశంకర్, లక్ష్మీ భూపాల హాజరయ్యారు**

**- సిద్దార్థ్ రాయ్ సంగీత దర్శకుడు రథన్ అర్జున్ రెడ్డి ఫేమ్ - సిద్దార్థ్ రాయ్ సినిమాటోగ్రాఫర్ శ్యామ్ కె. నాయుడు**

**- శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ మరియు విహాన్ & విహిన్ క్రియేషన్స్ బ్యానర్‌లపై జయ అడపాక, ప్రదీప్ పూడి మరియు సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు**



హైదరాబాద్(విజయభాను న్యూస్): పివిఆర్ మాల్ లో సిద్ధార్థ రాయ్ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది.అతడు, ఆర్య, పౌర్ణమి, భద్ర, లెజెండ్, పెదబాబు, ఆంధ్రుడు, భద్ర, ఒరే పండు, సోగ్గాడు దాదాపు 50 సినిమాల్లో బాల నటుడిగా నటించాడు. మిణుగురులు చిత్రానికి ఉత్తమ బాల నటుడు గా నంది పురస్కారం అందుకున్నాడు. చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించిన దీపక్ సరోజ్ ఇప్పుడు హీరోగా మారారు. సిద్ధార్థ్ రాయ్ అనే సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు.ఈ చిత్రం ఫిబ్రవరి లో 2024న విడుదల కానుంది.ఈ మూవీ ట్రైలర్ ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ,దర్శకులు సాయి రాజేష్,వీరశంకర్, లక్ష్మీ భూపాల విడుదల చేశారు.విడుదలైన టీజర్ కూడా యువతను ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి ట్రైలర్ చూస్తుంటే 'సిద్ధార్థ్ రాయ్' న్యూ జనరేషన్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది ట్రైలర్ అద్భుతంగా ఉందని.. సినిమాలో మంచి కంటెంట్ ఉందని అర్థమవుతోందని అన్నారు.






ఈ సందర్భంగా హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ 'ఆర్యలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నా కెరీర్ మొదలైయింది. లెజెండ్ సినిమాలో బాలయ్య చిన్నప్పటి పాత్ర చేశాను. ప్రభాస్, మహేష్ బాబు, సుకుమార్, త్రివిక్రమ్ ఇలా ఎంతోమంది గొప్పవారితో పని చేసే అవకాశం వచ్చింది. అది నా అదృష్టం. హీరోగా మంచి సినిమా చేయాలి ప్రేక్షకుల మనసులు గెలవాలనే ఆలోచనలో ఉన్నప్పుడు ఈ కథ వచ్చింది. దర్శకుడు యేశస్వికి హృదయపూర్వక కృతజ్ఞతలు. కథని నమ్మి చేసిన సినిమా ఇది. ప్రతిఒక్కరూ కష్టపడి పని చేశారు. ఆ కష్టం తెరపై కనిపిస్తుంది. సిద్దార్థ్ రాయ్.. పైసా వసూల్ సినిమా' అని అన్నారు.

# జాతీయ బాలికాదినోత్సవం నిర్వహణ



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. బాలికా విద్య ప్రాముఖ్యత, వారి బధ్రతకు సంబంధించిన అంశాలను చిన్నారులకు వివరించారు. ముందుగా దుర్గభాయి దేశముఖ్ చిత్రపటానికి మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ.పల్లవి తదితరులు పూలమాల వేసారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయం బాలికా విద్యకు అత్యధిక ప్రాధన్యాత ఇస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి రాష్ట్రంలో మహిళా విద్యను ప్రోత్సహించడం, ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, నాడు-నేడు పథకంతో పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసారన్నారు. గతంలో ఏయూను సందర్శించిన ముఖ్యమంత్రి విద్యా దీపం ఇంటికి వెలుగునిస్తుందని చెప్పిన సందర్భాన్ని గుర్తుచేశారు.తల్లిదండ్రులు సమాజం గర్వించే స్థాయికి చిన్నారులు ఎదగాలన్నారు. రాష్ట్ర, దేశం గర్వించే విధంగా చిన్నారులు ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని ముందుకు సాగాలని సూచించారు.

కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం సిబ్బంది డాక్టర్ పి.ఉష, ఏయూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుధారాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఫుడ్ సెక్యూరిటీ ఇన్ ఇండియా పుస్తకావిష్కరణ




ఆంధ్ర విశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** శాసన మండలి సభ్యులు కె.రవిబాబు ఫుడ్ సెక్యూరిటీ ఇన్ ఇండియా-ఇష్యూష్ అండ్ చాలెంజెస్ పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కలిసి వీసీ కార్యాలయంలో పుస్తకాన్ని డాక్టర్ కె.రవిబాబు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ఏయూ సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ సంచాలకులు డాక్టర్ పి.సుబ్బారావు సంపాదకత్వం వహించారు. ఈ పుస్తకంలో 24 మంది రచయితలు ఇటీవల నిర్వహించిన నిర్వహించిన రెండు రోజుల సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాలను పుస్తక రూపంలో తీసుకువచ్చారు. దేశంలో ఆహార బధ్రత, కోవిడ్ తదనంతర పరిస్థితులు, గిరిజన ప్రజల్లో ఆహార బధ్రత, అంతర్జాతీయ సంస్థలు పాత్ర, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన సమూహాలపై ఆహార అబధ్రత ప్రభావం తదితర అంశాలను ఈ పుస్తకంలో పరిశోధకలు చర్చించారు. అనంతరం మార్చి 22-23 తేదీలలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సు 'అండర్ స్టాండింగ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇన్ ఇండియా-ఎమర్జింగ్ చాలెంజెస్ ఇన్ సోషల్ ఇంక్లూజన్' సదస్సు బ్రోచర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆవిష్కరిచారు. కార్యక్రమంలో సిఎస్ఎఎస్ఇఐపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## తెలుగు సాహిత్యం

59 ఏళ్ల ఆ వ్యాపారవేత్తకు నయంకాని చర్మవ్యాధి వస్తుంది. కాళ్లకు ఎప్పుడూ పట్టీలు కట్టాల్సిన పరిస్థితి. భార్య ఇష్టపడదు. అతణ్ణి తాకనివ్వదు. అసహనం కమ్ముకున్న వ్యాపారవేత్త విసిగిపోయి తన గోడౌన్ లో నివసించడం ప్రారంభిస్తాడు. ఒక్కగానొక్క కొడుక్కి తండ్రి గురించి బెంగ. అతను తండ్రి బాగోగుల కోసం ఒక మహిళను తెచ్చి పెడతాడు. ఆ మహిళ ఆ వ్యాపారవేత్త పట్ల కారుణ్యమూర్తి అవుతుందా? మానవ స్వభావాలు ఎట్టి పరిస్థితుల్లో ఏమేమిగా మారుతుంటాయి? తమిళ సాహిత్యంలో నిన్న మొన్న పూచిన కలం ముతురాస కుమార్ రాసిన ఇలాంటి కథలున్న సంకలనాన్ని 'మీ భాషలోకి అనువదిస్తారా... మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎంఓయు) సైన్ చేస్తారా' అని కన్నడ, మలయాళ పబ్లిషర్లతో సూటూ బూటూ వేసుకుని చర్చిస్తున్న లిటరరీ ఏజెంట్ అక్కడ కనిపించింది.

'ఇమయం' కలం పేరుతో పాతికేళ్లుగా రాస్తున్న స్కూల్ టీచర్ వి.అన్నామలై కిడ్నీ బాధితుల జీవితాన్ని నవలగా రాయడానికి ఏకంగా సైంటిస్ట్ అంతటి పరిశోధన చేశాడు. కిడ్నీ ఎలా పని చేస్తుంది, ఎందుకు పాడవుతుంది, పాడయ్యాక ఎలా ఎదుర్కొనాలి, ఇందులో మందుల, ఆస్పత్రుల గూడుపుఠానీ ఏమిటనేవి వివరిస్తూ 'ఇప్పోదు ఉయిరోడు ఇరిక్కిరేన్ ' పేరుతో నవల రాస్తే వెంటనే 'ఐయామ్ ఎలైవ్.. ఫర్ నౌ' పేరుతో ఇంగ్లిష్‌లోకి అనువాదమైంది. అది సరిపోతుందా? స్పానిష్, టర్కిష్, నేపాలీ, లేదంటే తెలుగు భాషల్లోకి అనువాదమైతేనే కదా తమిళ నవల గొప్పదనం తెలిసేది! 'అనువాదం చేయించి పబ్లిష్ చేస్తారా మరి' అని మరో లిటరరీ ఏజెంట్ అక్కడ విదేశీ పబ్లిషర్ల డెస్క్‌ల దగ్గర తిరుగాడుతూ కనిపించాడు.

'చెన్నై ఇంటర్నేషనల్ బుక్‌ఫెయిర్ 2024' పేరుతో చెన్నపట్టణంలో జనవరి 16%18 తేదీల్లో మూడురోజులు సాగిన పుస్తక ప్రదర్శన నిజానికి 'రైట్స్ హబ్'. ఇది తమిళనాడు ప్రభుత్వ పూనికతో, తమిళ సాహిత్యాన్ని ప్రపంచానికి అనువాదం చేసి అందించడానికి హక్కుల క్రయవిక్రయాలకు నియోగించిన వేదిక. మిగిలిన భారతీయ భాషల్లో రచయితలు తాము రాసిన పుస్తకాలను ఇతర భాషల్లో అనువదించుకోవడానికి పాట్లు పడాలి. కాని తమిళనాడు ప్రభుత్వం తన భాషా సాహిత్యాన్ని అనువాదం చేయించడానికి గత రెండేళ్లుగా ఈ రైట్స్ హబ్ నిర్వహించడమే కాదు అందుకు 'తమిళనాడు ట్రాన్స్‌లేషన్ గ్రాంట్' పేరుతో ఆర్థిక అండ కూడా అందిస్తోంది.

అంటే మీరొక పబ్లిషరై ఒక తమిళ పుస్తకాన్ని తెలుగులోకి అనువాదం చేయించి ప్రచురిస్తానంటే ఒక్కో పుస్తకానికి పేజీల సంఖ్యను బట్టి గరిష్ఠంగా రెండున్నర లక్షలు మంజూరు చేస్తుంది! రెండున్నర లక్షలు!! దానికి బదులుగా మీరు 500 కాపీలు ప్రచురిస్తే 50 కాపీలు, 1000 కాపీలు ప్రచురిస్తే 100 కాపీలు ప్రభుత్వానికి దఖలు పరచాలి. గ్రాంటు డబ్బుల్లో అనువాద ఖర్చులు, బుక్‌మేకింగ్ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులు బాగానే సరిపోతాయి. కాపీలు అమ్ముకోగా వచ్చిన డబ్బులు పబ్లిషర్లవే!

'తమిళంలో గత వందేళ్లలో గొప్ప సాహిత్యం వచ్చింది. ప్రపంచ సాహిత్యానికి ఇది ఏ మాత్రం తక్కువ కాదు. మేము ఇప్పటి వరకు రష్యన్, ఫ్రెంచ్, బెంగాలీ, హిందీ నుంచి అనువాదాలు బోలెడు చేసుకున్నాం. బయట దేశాల, భారతీయ భాషల సాహిత్యం తమిళ అనువాదాల ద్వారా చదివాం. ఇప్పుడు మీ వంతు. మా సాహిత్యాన్ని చదవండి. అనువాదం చేసుకోండి. మా సాహిత్యాన్ని మీకు చేరువ కానీయండి' అని బుక్ ఫెయిర్ అనుసంధానకర్త, రచయిత మనుష్యపుత్రన్ ప్రారంభ కార్యక్రమంలో అన్నారు.

గత సంవత్సరం నుంచి మొదలైన ఈ గొప్ప సంకల్పం సత్ఫలితాలను ఇస్తోంది. 2023లో జరిగిన చెన్నై ఇంటర్నేషనల్ బుక్‌ఫెయిర్‌లో దేశీయంగా, విదేశీయంగా 100కు పైగా తమిళ పుస్తకాల అనువాదాలకు ఎంఓయులు జరిగితే ఇప్పటికి 52 పుస్తకాలు వెలువడ్డాయి. వీటిలో చైనీస్, అరబిక్, మలయా, కొరియన్, కన్నడ, మలయాళ భాషల్లో వెలువడ్డ తమిళ పుస్తకాలు ఉన్నాయి. ఉదాహరణకు తమిళ కథారచయిత సుజాత కథలు తమిళం ద్వారా పాఠకులకు తెలుసు. ఇప్పుడు చైనీస్ ద్వారా మొత్తం చైనాకు తెలుసు.

చెన్నై ఇంటర్నేషనల్ బుక్‌ఫెయిర్ 2024లో పాల్గొన్న 40 దేశాల పబ్లిషర్లు, భారతీయ భాషల పబ్లిషర్లు ఫెయిర్ ముగిసే సమయానికి 750 ఎంఓయులు చేసుకున్నారు. ఇవన్నీ తమిళం నుంచి ఇతర భాషలకు మాత్రమే కాదు... ఇతర భాషల నుంచి తమిళ లేదా ఏ భాషలోకైనా గానీ! అయితే తమిళనాడు ప్రభుత్వ ట్రాన్స్‌లేషన్ గ్రాంట్ మాత్రం తమిళం నుంచి ఇతర భాషల్లోకి అనువాదమయ్యే పుస్తకాలకే! తమిళ ప్రభుత్వం ఈ ఒడంబడికల కోసం ఎంత శ్రద్ధ పెట్టిందంటే ఇంగ్లిష్ రాని రచయితల, పబ్లిషర్ల తరఫున చర్చలు చేయడానికి 20 మంది లిటరరీ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చి మరీ రంగంలో దింపింది. ఎంత బాగుంది ఇది! ఏ ప్రభుత్వానికైనా తన సాహిత్య సంపద పట్ల ఉండవలసిన కనీస అనురక్తి ఇది!!

మరి మన సంగతి తెలుగు సాహిత్యం నుంచి ఇలాంటి ప్రయత్నం చేయడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలకు అనాసక్తి లేకపోవచ్చు. తమ సాహిత్యాన్ని కాపాడుకోవాలనుకునే తపన ఆ రెండు ప్రభుత్వాలకు తప్పక ఉండి ఉండొచ్చు. కాకుంటే సాహిత్య ప్రపంచం నుంచి, శాసనాధీశుల నుంచి, పాలనా వ్యవస్థలోని చదువరులైన ఐ.ఏ.ఎస్ అధికారుల నుంచి తగిన చొరవ, ఒత్తిడి కావాలంతే!

# సీనియర్ కార్యకర్తలతో మమేకమవుతున్న వై వి సుబ్బారెడ్డి

- నేతలు కాదు నాయకుడే ముఖ్యం - కార్యకర్తలే పార్టీకి వెన్నుముఖ
- సీనియర్ కార్యకర్తలను కలుపుకుంటూ పోవాలి
- వై వి సుబ్బారెడ్డిని కలిసిన రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాళ్ల రాజేష్ కుమార్



విశాఖపట్నం (విజయభాను న్యూస్):వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలతో విశాఖపట్నం, అనకాపల్లి,విజయనగరం,అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జ్ డాక్టర్ వైవీ సుబ్బారెడ్డిని ఆయన నివాసంలో మమేకమవత్తు పార్టీ సీనియర్ కార్యకర్తలకు అండగా ఉంటుందని,కార్యకర్తలే పార్టీకి వెన్నుముక్క అని అన్నారు.ఇందులో భాగంగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాళ్ల రాజేష్ కుమార్ బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి డిజిటల్ హనుమాన్ చాలీసా అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక్క అని సీనియర్ కార్యకర్తలను కలుపుకుంటూ పోవాలని ఇప్పటికే సూచనలు ఇవ్వడం జరిగిందని,పార్టీ సీనియర్ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా నంబాళ్ల రాజేష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ప్రారంభం నుంచి పార్టీ గెలుపునకు అన్ని విధాలుగా కృషి చేయడం జరిగిందని,రానున్న రోజులలో కూడ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా ధ్వనిరూపంలో,దృశ్య శ్రవణ రూపంలో డిజిటల్ యానిమేషన్ రూపంలో రూపొందించిన హనుమాన్ చాలీసాను సుబ్బారెడ్డికి అందజేశారు.

ఇందులో భాగంగా నేరుగా ఆయన పరిశీలించి అదునాతన రీతిలో ఇటువంటి హనుమాన్ చాలీసా చాలా ఉపయోగకరంగా ఉంటుందని రాజేష్ ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త కె కె రాజు,జిల్లా జనరల్ సెక్రటరీ మాసిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధే వైసిపి ధ్యేయం : సజ్జల

విజయవాడ: వైఎస్సార్ ఆశయాలు.. ఆలోచనలకు అనుగుణంగా పెట్టిన పార్టీ వైసిపి. అణగారిన వర్గాలతో అసోసియేట్ అవ్వడమే ప్రధాన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024-డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం జగన్.. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు."పథకాలు, సంస్కరణల్లో సీఎం జగన్ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారు. అణగారిన వర్గాలనుపైకి తీసుకువచ్చే ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల భాగస్వామ్యం కావాలి. గత ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల కోసం ఖర్చు చేసిందేమీ లేదు. సంపన్నులతో పోటీ పడే స్థాయికి అన్ని వర్గాలనూ తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌కే దక్కింది. సచివాలయ ఉద్యోగాల్లో 80 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే దక్కాయి. మేనిఫెస్టోలో లేనివి కూడా సీఎం జగన్ అమలు చేశారు" అని సజ్జల పేర్కొన్నారు."టీడీపీ హయాంలో పథకాలు కొందరికే దక్కేవి. సీఎం జగన్ అర్హులైన వారిని వెతికి మరీ ఇచ్చారు. ఈ నాలుగున్నరేళ్లలో జరిగినంత సంక్షేమం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరగలేదు. ఎన్నికలు రాబోతున్నారు. మీ భవిష్యత్తులు మారాలంటే.. మీరంతా ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏ చిన్న తేడా జరిగినా పేదలకు జరుగుతున్న మంచి దూరమైపోతుంది. మీడియాను మేనేజ్ చేస్తే సరిపోతుందని కొన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఏమీ జరగడం లేదని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచికి.. అభివఅద్ధికి పబ్లిసిటీ అవసరం లేదని సీఎం



భావించారు" అని సజ్జల తెలిపారు.కొత్తగా రూపుదిద్దుకుంటున్న పోర్టులు రాష్ట్రం రూపురేఖలు మార్చేస్తాయి. 11 మెడికల్ కళాశాలల ద్వారా దేశానికి కావాల్సిన వైద్యులను ఏపీ అందించబోతోంది. అంబేద్కర్‌కు హిమాలయాలంత విగ్రహం పెట్టినా సరిపోదు. అంతర్జాతీయ స్థాయిలో అంబేద్కర్ విగ్రహం, స్మఅతివనం రూపుదిద్దుకుంది. అంబేద్కర్ విగ్రహం గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకుంటుంది. అమెరికాలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ కనిపిస్తుంది. విజయవాడలో కొండ పై అమ్మవారు కొండ కింద అంబేద్కర్ కనిపిస్తారు. దళితుల నుంచి మరింత మేధావులు రావాలనేదే సీఎం జగన్ ఆలోచన. ఆయన చేపట్టిన యజ్ఞంలో మీరంతా భాగస్వామ్యం కావాలని కోరుతున్నా" అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

## కవి సమయం

### కర్మ ప్రారబ్ధం

ఆరతార మూర్తులకు సైతం
కర్మ ప్రారబ్ధం తప్పదు
సంచిత, పురాకృత కర్మల
ఫలితం తప్పించుకొనుట అసాధ్యం
సుఖదుఃఖముల యందు సమదృష్టి
సర్వజీవ, సర్వమానవ సమానత్వ భావన
శృతి మించిన రాగద్వేషాదులు త్యజించుట
మన జీవన ప్రథమ కర్తవ్యం
సాదభావన, కర్మఫలములు త్యజించుట
తామరాకు పై నీటిబొట్టు జీవనం
ఈశ్వరార్పణ బుద్ధితో కర్మాచరణ
జనుల సేవతో జీవితాన్ని గడపడమే
జనార్ధనుని సేవ అన్నది ఆర్యక్తి

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

పూర్ణిమ రా. 10.37
పునర్వసు ఉ. 8.07 సా.వ.4.43ల6.26

గురువారం
25-01 -2024

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం.

c **మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్య క్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగు తాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.


j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగు తున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూల మవుతాయి.

L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభా వం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# భక్తి వాజ్ఞ్మయంలో భజగోవిందం

## సంకీర్తన




క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడుతోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరావతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదించటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బంన్ధౌ), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధ పడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచరణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనందినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.




# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!




మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.

# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి** : పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి** : గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కునే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూర్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్షన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

## మృతి చెందిన టీడీపీ మహిళా నేతకు భువనేశ్వరిచే చెక్కు పంపిణీ



కాకినాడ, జనవరి 24: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్ట్ చేసిన సంఘటనలో గుండెపోటు గురై మృతి చెందిన టీడీపీ కాకినాడ నగర మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి కుటుంబానికి చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి మూడు లక్షల రూపాయల చెక్కును అందించారు. చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైలులో నిర్భంధించిన సమయంలో మనో వేదనకు గురైన సత్యవతి అశువులు బాశారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి బుధవారం కాకినాడ జగన్నాధపురం లోని సత్యవతి నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. టీడీపీ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భువనేశ్వరి సత్యవతి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ, కాకినాడ సిటీ టీడీపీ ఇన్చార్జ్ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు ), మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు




అన్నవరం..... కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ బాలికలు విద్యార్థి దశ నుంచి అన్ని విషయాలలో నైపుణ్యం సాధించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఇటీవల జరిగిన సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలలో శ్రీ సత్యదేవ్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థిని ఎస్సైగా సెలెక్ట్ అయి కాలేజీకి మంచి పేరు తీసుకువచ్చిందని మీరు కూడా ఆ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి. త్రిమూర్తులు సంస్కృత అధ్యాపకులు మరియు జి. సూరిబాబు,ఎన్ఎస్-ఎస్ పిఓ మరియు ఆర్.వి.రమణ ఎన్ఎస్ఎస్ పిఓ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కాకినాడ : లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

అన్నారు. ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు జిల్లా లో గిరిజన గ్రామాలు, లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివేకా నంద సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి జాతీయ బాలికా దినోత్సవం, మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం, నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అందరికి శు భాకాంక్షలు తెలిపారు. గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆడపిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని చదువుకున్న నాడే సమానత్వం, ఆర్థిక స్వాతంత్రం అన్ని వస్తాయని కలెక్టర్ అన్నారు. చదువుకొని ఉద్యోగం సంపాదించి ఆర్థికంగా స్థిరపడిన నాడే వివాహం గురించి ఆలోచించాలని అన్నారు. కొన్ని వెనుకబడిన ప్రాంతాలలో 14 సంవత్సరాలకే వివాహం చేసుకొని చదువు మానేసి మానసిక, శారీరక ఇబ్బందులకు మహిళలు గురవుతున్నారని కలెక్టర్ తెలిపారు. అటువంటి పరిస్థితులు లేకుండా ప్రతి బాలిక చదువుకోవాలని చదువు ద్వారానే మహిళల యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. మహిళలు స్వాతంత్రంగా బ్రతకగలము అదే ధైర్యము వచ్చినప్పుడు మాత్రమే వివాహం గురించి ఆలోచించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఫోర్త్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ శ్రీ హరినారాయణ మాట్లాడుతూ జిల్లాలో పీసీ అండ్ పీ అండ్ డీటీ యాక్ట్ ద్వారా 163 స్కానింగ్ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించిన జిల్లాలో ఒక కేసు కూడా నమోదు కాలేదని దీనిపై పిసి అండ్ పిఎన్ డి టి యాక్ట్ ఎంతో సక్రమంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ గారిని ఆయన అభినందించారు. బాలికల పై వివక్షత, విచక్షణ లేకుండా మగ పిల్లల మైండ్ సెట్ కూడా మార్చాలని మన కుటుంబంలో ఉన్న తల్లిదండ్రులు మగ పిల్లలు మైండ్ సెట్ కూడా మారాలని అప్పుడే బాలికలు మహిళలు సురక్షితంగా ఉంటారని ఆడపిల్లల మనుగడకు రక్షణ ఏర్పడుతుందని ఆయన అన్నారు. బాలికలతో పాటు బాలురకు కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చిన్నప్పటినుండే బాలికలపై అవగాహన కల్పించి వారి అభిప్రాయాలలో మార్పు తేవాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీశ్ కుమార్ మాట్లాడుతూ బాలికలు ఏం చేయాలి అని వారు నిర్దిష్టంగా నిర్ణయించు కున్నప్పుడు వారు దానిని సాధించడానికి ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని చేదించి మీరు చేయాలనుకునే పనికి సాధించేందుకు పోలీస్ యంత్రాంగం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. గర్భస్థ పిండల్ని లింగ నిర్ధారణ చట్టము, విద్యా హక్కు చట్టం, బాల్యవివాహాలు , గృహహింస చట్టాలు అన్ని బాలికలకు, మహిళలకు రక్షణగా ఉన్నాయని, వీటి ద్వారా అన్ని విధాలుగా సపోర్ట్ ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు.

## 11.64 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర



సాలూరు విజయభాను న్యూస్ జనవరి 24 : సాలూరు మండలం ఏజెన్సీ ప్రాంతంలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న రోడ్లు, వంతెనలను 11.61 కోట్లు వ్యయంతో శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడిక రాజన్న దొర. సారిక పంచాయితీ సొంపిగాం బ్రిడ్జి కి 3.85 లక్షలతో శంకుస్థాపన చేశారు. అనంతరం తోణం పంచాయితీ తోణం గ్రామం నుండి నుండి దిగువ శంబి వరకు ఆరున్నర కిలోమీటర్లు రోడ్డుకు 7.79 లక్షలు రూపాయలతో బీటీ రోడ్డు రహదారి నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ ప్రాజెక్టు అధికారులు శంకుస్థాపన కార్యక్రమాలు ఏర్పాట్లు చేశారు. ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతూ సాలూరు మండలం, పాచిపెంట మండలం లో ఏజెన్సీ ప్రాంతాలలో 100 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. సుమారు 65 ఏజెన్సీ గ్రామాలకు కలుపుతూ 11 రహదారులు 6వంతులు నిర్మిస్తున్నామని తెలిపారు. వీటి వలన ఎన్నో గ్రామాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. పాచిపెంట మండలం ఆలూరు కంకటపల్లి రోడ్డుతో పాటు, పలు రహదారులు, 9 వంతెనలు నిర్మిస్తున్నామని అవి పూర్తయితే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు వేయడానికి అటవీశాఖ అనుమతుల కోసం కొన్ని సంవత్సరాలు వేచి చూసామని ఆ సమస్య కొసం ఎంతో శ్రమించి అనుమతులు పొందామని అందువల్ల ఇప్పుడు గిరిజన ప్రాంతంలో రోడ్లు వేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, ఎంపీపీ టు సువ్వాడ గుణవతి, సారిక సర్పంచ్ గొర్లె సత్యవతి, తోణం సర్పంచ్ మువ్వల ఆదియ్య, వంతల ఎండమ్మ, కన్నం నాయుడు, కురుకూటి ఉప సర్పంచ్ సి హెచ్ సాంబ, ఎంపీటీసీలు సుబ్బారావు, కల్లెపల్లి త్రినాధరావు, ఏఎంసీ చైర్ పర్సన్ దండి అనంత కుమారి, మన్యం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సువ్వాడ రామకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు పెద్దింటి మాధవరావు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు పంచాయతీరాజ్ ప్రాజెక్టు డీఈ శర్మ, జేఈ శంకర రావు పాల్గొన్నారు.



## డ్రైవర్స్ డే డ్రైవర్లకు పలు సూచనలు చేసిన డిపో మేనేజర్ భాస్కర్ రెడ్డి




సాలూరు విజయభాను న్యూస్ జనవరి 24 : సాలూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలుపుతూ డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలని కొన్ని సూచనలు తెలియజేశారు. అనంతరం ఆర్టీసీ డిపో నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సాలూరు పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జి డి బాబు పట్టణ ఎస్ఐ పాల్గొన్నారు. సిఐ జి డి బాబు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడ కూడదు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, సురక్షితంగా ప్రజలను గమ్యానికి చేర్చే బాధ్యత మీది గనుక మీరు సురక్షితంగా ఉండండి మీ జీవితాలు కాపాడతాయి అని వాళ్ళకి సూచనలు తెలియజేశారు. రహదారి సూత్రాలు పాటించాలని నిదానమే ప్రధానము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ కరుణ, టిఐ2, ఎడిసి ఎ టి నాయుడు, డ్రైవర్లు ఆర్టీసీ సిబ్బంది, ఆర్ టి సి యూనియన్ నాయకులు ఎమ్ ఎస్ నారాయణ, శేఖర్, త్రినాధరావు, ఆర్టీసీ డ్రైవర్లు కార్మికులు అందరూ ర్యాలీ లో పాల్గొన్నారు.

## ఆడుదాం-ఆంధ్రా పోటీలు ప్రారంభించిన వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ డాక్టర్ తలే రాజేష్



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం మండలం జీసీఎస్ఆర్ కళాశాల మైదానం లో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను రాజాం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ చార్జ్ డాక్టర్ తలే రాజేష్ బుధవారం ప్రారంభించారు. క్రీడాకారులు ఈ ఆటల పోటీలు సక్రమంగా వినియోగించుకోవాలని, గెలుపు ఓటములును సమానంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ కన్వీరర్ పాలవలస శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషినర్ ఎంవీ నాగరాజు, నల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

### క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

### - కులగణన సర్వే ప్రక్రియ పరిశీలన - ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ఆరా



రాజాం (విజయభాను న్యూస్) : అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే భవనాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపు, విద్యుత్ సదుపాయం, ఫర్నీచర్, సరైన నేమ్ బోర్డులు తదితర ఆరు అంశాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ మేరకు జిల్లాలోని పలు మండలాల్లో ఆమె బుధవారం పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను, అక్కడి వసతులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న కులగణన సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ఆరా తీశారు.

రాజాంలో ..... రాజాం మున్సిపాలిటీ పరిధిలోని వస్త్రపురి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 154,155 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. అక్కడి త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, ర్యాంపులు, విద్యుత్, ఫర్నీచర్ ఇతర సదుపాయాలను తనిఖీ చేశారు. అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాలని, పాఠశాలకు సున్నం వేయించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉంచిన ఓటర్ల జాబితాను పరిశీలించారు. రాజాం మండలం బొద్దాం గ్రామం ఎంపిపి స్కూల్లోని 182,183 పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ పాఠశాలలోని 184,185 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. వసతులపై ఆరా తీశారు.

గ్రామంలో నిర్వహిస్తున్న కులగణన సర్వేని తనిఖీ చేశారు. వలంటీర్లతో మాట్లాడి, సర్వే ప్రక్రియపై ఆరా తీశారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీనిపై ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో తనిఖీ చేశారు. కార్డుల పంపిణీ నెమ్మదిగా జరుగుతోందని అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా మొత్తంమీద సుమారు 5.2 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయాల్సి ఉందని, ప్రస్తుతం జిల్లాకు 3.3 లక్షల కార్డులు వచ్చాయని, వీలైనంత త్వరగా వాటిని పంపిణీ చేయాలని ఆదేశించారు. అలాగే కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉందని, కొత్తవారిని కూడా జత చేయవచ్చునని సూచించారు. ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసేటప్పుడు, వాటితోపాటు ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను కూడా లబ్దిదారులకు అందించాలని, ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని, బయోమెట్రిక్ తీసుకోవాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో రాజాం నియోజకవర్గ ఇఆర్ఓ సుధారాణి, ఆర్‌డిఓ బి.శాంతకుమారి, కులగణన జిల్లా నోడల్ ఆఫీసర్ కె.సందీప్ కుమార్, తాశిల్దార్ పి.రామకృష్ణరాజు, ఎంపిడిఓ శంకర్రావు, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో.....

చీపురుపల్లి పట్టణం శివరాం రోడ్డులోని నాల్గవ సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న కులగణన, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని పరిశీలించారు. సర్వేలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరి వివరాలను నమోదు చేసి వీలైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు.

విజయరాంపురం ఎంపిపి పాఠశాలలోని 159 పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వసతులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాన్ని సిద్దం చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో ఆర్‌డిఓ బి.శాంతకుమారి, కులగణన జిల్లా నోడల్ ఆఫీసర్ కె.సందీప్ కుమార్, తాశిల్దార్ సురేష్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ జి.గిరిబాల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గరివిడిలో పోలింగ్ కేంద్రం తనిఖీ

గరివిడి మండలం కోడూరు ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన 116,117,118 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ నాగలక్ష్మి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించారు. బిఎల్ఓలతో మాట్లాడారు. ఓటు కోసం కొత్త దరఖాస్తులు వస్తే, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్నవారికి ఓటుహక్కు కల్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని వసతులతో పోలింగ్ బూత్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్‌డిఓ బి.శాంతకుమారి, తాశిల్దార్ తాడ్డి గోవింద, ఇతర అధికారులు, సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## మోసాలకు పాల్పడిన కేసుల్లో నిందితుల నుండి రికవరీలు చేయాలి

విజయనగరం : జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎం. దీపిక, ఐపిఎస్., జనవరి 24న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ - వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదు అయిన చీటింగు కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని, నిందితులను అరెస్టు చేసి, వారి నుండి ఆస్తులను కూడా రికవరీ చేయాలని, సంబంధిత కోర్టుల్లో అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా వివిధ పోలీసు స్టేషను పరిధిలోగల క్రిటికల్ పోలింగు కేంద్రాలను, గ్రామాలను సందర్శించాలని, ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించేందుకు అవకాశం ఉన్న రౌడీ షీటర్లను, వ్యక్తులను గ్రామ స్థాయిలో గుర్తించి, వారిని బైండోవరు చేసి, బాండులను తీసుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించాలని, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపైన, రవాణకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అధికారులు సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేయాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# విశాఖ టెస్టు మ్యాచ్‌కు ముఖ్యఅతిథిగా జై షా

## ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్‌రెడ్డి



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : విశాఖ వేదికగా ఫిబ్రవరి 2వ తేదీ నుంచి భారత్ ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న టెస్టు మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా బీసీసీఐ కార్యదర్శి జై షా హాజరయ్యేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన బీసీసీఐ వార్షిక అవార్డ్స్ నమన్ వేడుకకు బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఉపాధ్యక్షులు రాజీవ్ శుక్లా, కోశాధికారి ఆశిష్ షెలార్, జాయింట్ సెక్రటరీ దేవజిత్ సైకియా తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్ చంద్రారెడ్డి, ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు బీసీసీఐ అధ్యక్ష, కార్యదర్శులు తో పాటు పలువురికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీవేంకటేశ్వర స్వామి విగ్రహాలు, ఇతర సావనీర్‌లు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆంధ్రలో నిర్వహిస్తున్న క్రికెట్ కార్యకలాపాలు, అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖలో జరిగే టెస్టు మ్యాచ్‌కు రావాలని ఆహ్వానించగా బీసీసీఐ కార్యదర్శి జై షా సుముఖత వ్యక్తం చేసినట్లు ఏసీఏ కార్యదర్శి

# నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## -ఎపిసిసి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిళ



ఎపిసిసి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిళకు మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ అందజేత

మాధవధార : నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఎపిసిసి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిళ అన్నారు.ఎపిసిసి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిళ నగర పర్యటనలో భాగంగా మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ సలహా దారుడు సనపల చిన్నబాబు, సభ్యులు సంతోష్ మర్యాదపూర్వకంగా కలుసుకుని ఇటీవల ఆవిష్కరణ చేసిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 డైరీని అందజేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నిరంతరం ప్రజల కోసం సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ సోదరులు ఇటువంటి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.

# సమాజంలో అందరికి సమానఅవకాశాలు

## గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** సమాజంలో అందరికి సమానఅవకాశాలు లభించినప్పుడు దేశ ప్రజా స్వామ్యం మరింతగా బలోపేతం అవుతుందని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన సంవాద్ ప్రారంభోత్సవంలో ఆయన భారతదేశంలో ప్రజాస్వామ్యం మరియు రాజ్యాంగం అనే అంశంపై బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన భాధ్యత రాజకీయ నాయకలపైన ఉందని ఆయన పేర్కొన్నారు. ఉన్నత ఆశయాలు గల వ్యక్తుల సమూహం రాజకీయ వ్యవస్థలో పెరిగినప్పుడే సమాజంలో మార్పు ముఖ్యంగా రాజ్యాంగ బద్దంగా దేశం పురోభివృద్ది సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయ నాయకులు ప్రజల విశ్వాసాన్ని చురగొనడంతో పాటు వారికి గల నమ్మకాన్ని సడలనీయ కూడదని పేర్కొన్నారు. సమాజంలో మార్పుని కోరుకునే వ్యక్తిగా తాను రాజకీయాలలోకి ప్రవేశించినట్లు శ్రీభరత్ వెల్లడించారు. ప్రజావాణిని చట్ట సభలలో వినిపించాలన్నది తన ఆకాంక్ష అని తెలిపారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బండి కామయ్య అధ్యక్షత వహించారు. డైరక్టర్ ప్రొఫెసర్ చిన్నయ్య సూరి భారతదేశంలో ప్రజాస్వామ్యం మరియు రాజ్యాంగం ఉన్నతిని, కాలానుగుణంగా వస్తున్న మార్పులను వివరించారు. అలాగూ సంవాద్ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు.

# రాహుల్ భద్రతపై అమిత్ షాకు లేఖ రాసిన ఖర్గే

ఢిల్లీ: అస్సాంలో రాహుల్ గాంధీ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. అస్సాంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ కు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, అనేక భద్రతా లోపాలు వెలుగుచూశాయని ఖర్గే వివరించారు. పలు అంశాలను తన లేఖలో ప్రస్తావించారు. ముఖ్యంగా, జనవరి 22న నాగావ్ జిల్లాలో రాహుల్ గాంధీ కాన్వాయ్ ని బిజెపి కార్యకర్తలు అడ్డుకున్నారని, వారు రాహుల్ గాంధీకి అత్యంత సమీపానికి వచ్చారని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఓ జాతీయ స్థాయి నేత కాన్వాయ్ లోకి ఇతరులు చొరబడి సమీపానికి రావడం అత్యంత అభద్రతో కూడిన పరిస్థితి అని వివరించారు. ఇంత జరుగుతున్నా అస్సాం పోలీసులు ప్రేక్షకుల్లా చూస్తూ ఉన్నారని, కొన్నిసార్లు పోలీసులే దగ్గరుండి బిజెపి కార్యకర్తలను రాహుల్ కాన్వాయ్ లోకి పంపించారని ఖర్గే పేర్కొన్నారు. ఇప్పటివరకు అస్సాం పోలీసులు ఎవరినీ అరెస్ట్ చేయకపోవడం శోచనీయం అని పేర్కొన్నారు. రాహుల్ యాత్ర ముందుకు సాగేకొద్దీ ముప్పు అధికమవుతోందని, ఇకనైనా మీరు జోక్యం చేసుకోవాలని అమిత్ షాను కోరారు. రాహుల్ యాత్రకు తగిన భద్రత కల్పించేలా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, డిజిపిలకు దిశానిర్దేశం చేయాలని ఖర్గే తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరగాళ్లు, రుణ యాప్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ నేరాలపై రెండో రోజు సదస్సులో సీబీఐ ఎస్పీ మురళీ రంభ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** సైబర్ నేరగాళ్లు, రుణ యాప్ల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, పొరపాట్లు చేసి సైబర్ ఉచ్చులో పడొద్దని సీబీఐ విశాఖపట్టణం విభాగం ఎస్పీ మురళీ రంభ సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించే నిమిత్తం సీఐడీ విశాఖపట్టణం ఆర్వో ఆధ్వర్యంలో ఏయూలోని వైవీ ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన రెండు రోజుల సదస్సులో భాగంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనేక రూపాల్లో సైబర్ నేరాలు చోటు చేసుకుంటున్నాయని అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ మనల్ని మనమే కాపాడుకోవాలని హితవు పలికారు. ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగించే క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. వ్యక్తిగత సమాచారాన్ని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవడానికి సూచించారు. అనుకోకుండా సైబర్ వలలో పడి చాలా మంది అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని.. ముఖ్యంగా రుణ యాప్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది భోగస్ కంపెనీల పేరుతో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కొన్ని బ్యాంకుల్లో, కార్యాలయాల్లో కింది స్థాయి సిబ్బందికి అధికారిక పాస్ వర్డులు చెప్పటం వల్ల కూడా ఆర్థిక మోసాలు జరుగుతున్నాయని ఎన్నో కేసుల విచారణలో ఇలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. రెండో రోజు సదస్సులో ఎస్బీఐ డీజీఎం పంకజ్ కుమార్, ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ స్టీఫెన్, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ మూర్తి నాయక్ విశిష్ట అతిథులుగా పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. కార్యక్రమంలో భాగంగా సదస్సు ఉద్దేశాలను, ప్రయోజనాలను సీఐడీ విశాఖపట్టణం ఆర్వో అదనపు ఎస్పీ రవి వర్మ వివరించారు.

కార్యక్రమంలో పోలీస్, వివిధ బ్యాంకుల అధికా రులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం జనవరి 24:- నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘంలో 33 అజెండాలతోపాటు 20 టేబుల్ అజెండాలు తో కలిపి మొత్తం 53 అంశాలు పొందుపరిచారని వీటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించి ఆమోదించారని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు క్రమబద్ధీకరణ, పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి పలు ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలు తొలగింపుకు రూ.9.96 లక్షలు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు వార్డులలో తాత్కాలిక పద్ధతిపై అదనపు పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసేందుకు రూ 36.52 లక్షలు, స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా 51, 41 వార్డులలో 24 కమ్యూనిటీ మరుగుదొడ్ల ఆధునీకరణకు సుమారు రూ. 33.83 లక్షలు, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు వ్యర్థాల తరలింపుకు రూ.9.09 లక్షలు, పారిశుద్ధ్య కార్మికులు కు యూనిఫామ్ ఇచ్చేందుకు రూ.65.98 లక్షలు, అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.11.35 కోట్ల తో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు కార్యదర్శి నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రావు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు, మత్స్యరాజు, సంతోషి కుమారి, రమణమూర్తి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా ప్రభుత్వ శాఖలు బకాయి సెస్‌లు చెల్లించాలి

## జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాథన్



విశాఖపట్నం, జనవరి 24 : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు కార్మిక శాఖకు చెల్లించాల్సిన బకాయి సెస్ లను ఈ నెలాఖరులోగా చెల్లించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం %ఽ% వర్కర్స్ చట్టంపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబరులో బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రహదారులు, భవనాల శాఖ, జివిఎంసి, ఏపి ట్రాన్స్ కో, ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్, గంగవరం పోర్ట్, ఇతర ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన బకాయి సెస్ లను జనవరి 30లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖాధికారులను ఆదేశించారు. జివిఎంసిలో 2018 నుంచి ఆన్ లైన్ ద్వారా సెస్ చెల్లింపులు జరుగుతున్నాయని, అయితే అంతకు ముందు ఆమోదించిన భవన నిర్మాణాల వివరాలను కార్మిక శాఖ ఉప కమిషనర్ కోరగా, 2016 నుంచి 2018 వరకు గల వివరాలను ఈ నెలాఖరులోగా అందజేయాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. సచివాలయం పోర్టల్ ద్వారా ప్రభుత్వ భవన నిర్మాణాలను రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉందని కార్మిక శాఖ ఉప కమిషనర్ జాయింట్ కలెక్టర్ కు వివరించగా, ఇకపై రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎం. సునీత, సహాయ కమిషనర్ ఎస్. మోహనలక్ష్మి, డిపిఓ ఎంవిఏ. శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సిహెచ్. గణపతి, సహాయ కార్మిక అధికారులు పిటివి లవకుమార్, ఎన్. విజయ శ్రీ, ఆర్ అండ్ బి డిఇఇ కె.ఎస్. ఫణీశ్వర్, ఇతర శాఖలకు చెందిన అధికారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com